**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 13.06.2024** **సమయం: 18:10గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రంలో మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్ లను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది.
2. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు.
3. MBBS, BDS, ఇతర కోర్సులలో ప్రవేశానికి 1,563 మంది NEET-UG, 2024 అభ్యర్థులకు గ్రేస్‌మార్క్ లు ఇవ్వాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. వీరికి ఈ నెల 23న నిర్వహించే పరీక్షకు మరల హాజరైయ్యేందుకు అవకాశం కల్పిస్తారు.
4. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుళ్ళూరులోని సచివాలయంలో ఈ సాయంత్రం లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. డీఎస్సీ నియామకాల దస్త్రం పై మొదటి సంతకం చేశారు.

------------

**'మహిళా శక్తి - క్యాంటీన్ సర్వీస్' ల ఏర్పాటు -**

రాష్ట్రంలో 'మహిళా శక్తి - క్యాంటీన్ సర్వీస్ ' లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్ ల ఏర్పాటుపై ఈరోజు సచివాలయంలో ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించిన శాంతకుమారి.... ఈ క్యాంటీన్ ల ఏర్పాటుకు రోడ్ మ్యాప్ అంశాలపై ప్రణాళికను రూపొందించాల్సిందిగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ కమీషనర్ ను ఆమె ఆదేశించారు. అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్ లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న రేండేళ్లలో 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ క్యంటీన్ ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్లు తెలిపారు.     (పీ.ఎన్)

------------

**KISHAN:**

కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలోని శాస్త్రీ భవన్ లో తమ ఛాంబర్ లో  బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయన - ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ కనక దుర్గా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ అమర వీరుల స్మారక చిహ్నానికి నివాళులర్పించారు. గురుద్వారా బంగ్లాసాహిబ్ వద్ద పూజల అనంతరం కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

------------

**BANDI**

ఇదిలా ఉండగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ – కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఈరోజు న్యూఢిల్లీలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆ శాఖ సిబ్బంది - ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి - నిత్యానంద రాయ్, హంపి మఠానికి చెందిన - శ్రీ విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థానం

మఠాధిపతి – శ్రీశ్రీశ్రీ జగద్గురు విద్యారణ్య భారతి స్వామీజీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల మార్గదర్శకత్వంలో దేశానికి అంకిత భావంతో కృషి చేస్తానని బండి సంజయ్ ఈ సందర్భంగా తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వీ.ఎస్.ఎస్ ప్రభాకర్ ఢిల్లీలో బాధ్యతలు చేపట్టిన కేంద్ర మంత్రులను కలిసి అభినందనలు తెలిపారు.

------------

**SC-NEET:**

MBBS, BDS, ఇతర కోర్సులలో ప్రవేశానికి 1,563 మంది NEET-UG, 2024 అభ్యర్థులకు గ్రేస్‌మార్క్‌లు ఇవ్వాలనే నిర్ణయాన్ని రద్దు చేసినట్లు - కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ - NTA గ్రేస్ మార్కులు ఇచ్చిన విద్యార్థులకు జూన్ 23న మళ్ళీ జరిగే పరీక్షకు హాజరైయ్యేందుకు అవకాశం ఇస్తుందని కేంద్రం తెలిపింది. ఈ పరీక్ష ఫలితాలు ఈ నెల 30 నాటికి వెలువరిస్తారు కాబట్టి, ముందుగా ప్రకటించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌కు ఆటంకం ఉండదని NTA తరపున వాదిస్తున్న న్యాయవాది చెప్పారు. NEET UG 2024 అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రక్రియపై - స్టే ఉండదని కూడా సుప్రీంకోర్టు ఈరోజు తెలిపింది. (NSD)

------------

**REV NEET:**

ఇదిలా ఉండగా NEET- UG – 2024 ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ... కేంద్ర ప్రభుత్వం ఈ పరీక్షలో అవినీతి జరిగిందన్న ఆరోపణలను ఖండించింది. న్యూఢిల్లీలో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, మీడియాతో మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ అంశం సుప్రీంకోర్టులో ఉందని, పరీక్షకు సంబంధించి తలెత్తిన కొన్ని సమస్యలపై – విద్యావేత్తలతో కూడిన కమిటీని కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. NSD

------------

**BHADRADRI KOTHAGUDEM**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పాటు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టు పనులను పరిశీలించిన తర్వాత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. కేవలం 2000 కోట్లతో పూర్తయ్యే ఇందిరా, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా మార్చి రీ డిజైన్ పేరుతో 20 వేల కోట్లకు పెంచారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు కోసం ఇప్పటికే కేసీఆర్ ప్రభుత్వం ఎనిమిది వేల కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. (పీటీసీ)

------------

**బ్లడ్ బ్యాంకులు**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈరోజు రాష్ట్రంలో బ్లడ్ బ్యాంకుల పనితీరు, నిర్వహణ, బలోపేతంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 63 బ్లడ్ బ్యాంకుల పనితీరు, నిర్వాహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మెరుగైన పనితీరును కలిగిన 14 బ్లడ్ బ్యాంకులను ఆధునీకరంచాలని అధికారులకు సూచించారు. రేపు జరిగే ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో రక్తదాన ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహించాలని అధికారులను కోరారు. (పీ.ఎన్)

------------

**MLC - OATH**

తెలంగాణలో కొత్తగా ఎన్నికైన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల MLC బీఆర్ఎస్ కు చెందిన – నవీన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల MLC కాంగ్రెస్ కు చెందిన తీన్మార్

మల్లన్న అనే చింతపండు నవీన్‌కుమార్ - ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి - ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బీఆర్ఎస్ MLC నవీన్‌రెడ్డి మాట్లాడుతూ... తన విజయాన్ని తెలంగాణ అమరవీరులకు అంకితమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ - గడ్డం ప్రసాద్‌తో పాటు ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి - దీపాదాస్ మున్షీ, పర్యాటక శాఖ మంత్రి - జూపల్లి కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు - సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. SHANKAR

------------

**LEAD TIRUMALA**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుళ్ళూరులోని సచివాలయంలో ఈ సాయంత్రం 4గంటల 41 నిమిషాలకు లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. డీఎస్సీ నియామకాలు, లాండ్ టైటిలింగ్ చట్టం తొలగిస్తూ... వృద్ధాప్య ఫించను 4వేలకు పెంచుతూ, నైపుణ్యాల పెంపు, అన్నా క్యాంటిన్ దస్త్రాలపై మొదటి సంతకం చేశారు. సచివాలం మార్గంలో - చంద్రబాబు నాయుడుకు సచివాలయం అధికారులు, సిబ్బందితో పాటు అమరావతి రైతులు ఘనస్వాగతం పలికారు.

------------

**TIRUMALA:**

అంతకుముందు, తిరుమలలో స్వామివారి దర్శనం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలను, ప్రక్షాళన ను, తిరుమల నుంచి ప్రారంభిస్తామని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో, రాష్ట్రం అభివృద్ధిలో 20 సంవత్సరాలు వెనుకబడిందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడడం పైన, అలాగే తిరుమల పవిత్రత కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు.

------------

**నిర్మల్ జిల్లా**

కొత్త చట్టాలపై పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని - నిర్మల్ జిల్లా ఎస్పీ - జానకి షర్మిల అన్నారు. ఈరోజు నూతన చట్టాల పై పోలిస్ అధికారులకు ఎస్.పీ - ఆన్లైన్ లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె.... జూలై 1 నుంచి అమలు కానున్న కొత్త చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 పై పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని పేర్కొన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలౌతుందని అన్నారు. (పిటిసి - నిర్మల్)

------------

**ఆదర్శ పాఠశాలల - రాజన్న సిరిసిల్ల**

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద  చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. కోనరావుపేట మండలం, కొలనూర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను కలెక్టర్ ఈరోజు పరిశీలించారు. అనంతరం ధర్మారం రాంనగర్ లోని పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో, డీఈఓ తదితరులు పాల్గొన్నారు. (PTC)

------------

**<u>TIRUMALA:</u>** Andhra Pradesh's new Chief Minister and TDP president, N.Chandrababu Naidu, said that the cleansing of the State will start from Tirumala. Talking to the media outside the shrine after the darshan of the Lord Venkateswara, Naidu said that the State has gone back 20 years in the development due to careless rule by previous regime. He said the main focus is to provide graft-free governance and added new government is committed to protecting the interests of all sections of society. The new government would take all measures to protect the sanctity of the famous hill shrine of Lord

Venkateswara. He said under the dynamic leadership of Prime Minister Narendra Modi, the State will see all-round development and the country will soon become one of the greatest countries in the world. Earlier, Chief Minister along with family members, offered prayers at hill shrine at Tirumala in the morning. 11 DESK

**BANDI:** Karimnagar MP Bandi Sanjay Kumar assumed charge as Minister of State in the Ministry of Home Affairs in New Delhi today. The Ministry staff greeted and presented a bouquet after taking charge. Union Minister Nityanand Rai was present on the occasion. The Pontiff of Sri Virupaksha Vidyaranya Mahasamsthanam Sri Sri Sri Jagadguru Vidyaranya Bharati Swamiji of Hampi Mutt was also present.He said under able guidance of Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah he looks forward to dedicating himself in service of the nation. PTC/KMN 7

**MLC OATH:** The newly elected Mahabubnagar Local Authorities MLC Naveen Reddy of BRS and Warangal-Khammam-Nalgonda MLC Chintapandu Naveen Kumar (Teenmaar Mallanna) of Congress took oath today. Legislative Council Chairman Gutha Sukhender Reddy conducted oath ceremony. Speaking after the ceremony, BRS MLC Naveen Reddy said he dedicates his victory to the Telangana martyrs. Apart from Speaker Gaddam Prasad, AICC Telangana incharge Deepadas Munshi, Tourism Minister Jupally Krishna Rao, BRS leaders and former Ministers Sabitha Indra Reddy, Srinivas Goud and others were present on the occasion. SHANKAR 8

**REV NEET:** The Union Government today said that no evidence of question paper leak has been found in the National Eligibility-cum-Entrance Test--Under Graduate (NEET-UG) 2024 examination and also refuted allegations of any corruption in the exam. Speaking to the media after assuming charge of the Union Education Ministry in New Delhi, Dharmendra Pradhan said the matter is in Supreme Court and a committee of academicians has also been formed over the specific issue raised with regard to the examination. NSD 7

**SC-NEET:** The Centre today told Supreme Court that the decision to give grace marks to 1,563 NEET-UG, 2024 candidates for admission to MBBS, BDS and others courses has been cancelled.A vacation bench of justices Vikram Nath and

Sandeep Mehta was told by counsel for the Centre and National Testing Agency (NTA) that the students, who were given grace marks, will be given an option to appear for re-test likely to be held on 23rd June. The counsel representing NTA said the counselling schedule announced earlier will not be disturbed since the results of the re-test would be declared by June 30. Supreme Court today reiterated it would not stay the NEET UG 2024 admission counselling process. NSD 7

**KISHAN:** Union Coal and Mines Minister Kishan took charge as Minister at his chambers in Shastri Bhavan in New Delhi today. Before taking charge, he performed special prayers at Sri Venkateswara Swamy temple and goddess Sri Kanaka Durga temple in Telangana Bhavan, New Delhi. He then paid tributes to the statue of Dr. BR Ambedkar and Telangana martyrs memorial. He later offered prayers at Gurudwara Bangla Sahib and later took charge. SDP 6

**LEAD TIRUMALA:** The TDP Chief Chandrababu Naidu assumed charge as Chief Minister at Secretariat in Tulluru this evening at 4:41. His first signature was on Mega DSC recruitment , nullifying Land Titling Act, hiking old Age Pension, Skill Science and Anna Canteen files. He was welcomed by farmers of Amaravathi along the route to Secretariat and officials and staff at the Secretariat. DESK 5

------------